RK అగ్ని న్యూస్
The Power Of Truth
9441533080 - 8309890844
అక్టోబర్ : 06 శుక్రవారం సంపుటి : 27 సంచిక : 219



2లో

# త్రిపురాంతకేశ్వరుని సేవలో మంత్రి మేరుగ

## పబ్లిక్ అండర్ టేకింగ్ కమిటీ సభ్యులు గా అన్నా



అగ్ని న్యూస్, గిద్దలూరు:గిద్దలూరు నియోజకవర్గం ఎమ్మెల్యే అన్నా రాంబాబుకు ఏపీ అసెంబ్లీ కీలక పదవి అప్పగించింది. ఎమ్మెల్యే అన్నాను అసెంబ్లీ పబ్లిక్ అండర్ టేకింగ్స్ కమిటీ లో సభ్యుడుగా నియమించారు. ఈ మేరకు ఏపీ అసెంబ్లీ గురువారం ఉత్తర్వులు జారీ చేసింది. ఎమ్మెల్యే అన్నాకు ఈ పదవి దక్కడంతో నియోజకవర్గంలో ఉన్న వైసిపి నాయకులు, కార్యకర్తలు హర్షాతిరేకాలు వ్యక్తం చేశారు.

## రాక్షస పాలనకు సమాధి కడదాం - వక్కలగడ్డ




అగ్ని న్యూస్, మార్కాపురం: రాష్ట్ర ముఖ్యమంత్రి జగన్ మోహన్ రెడ్డి రాష్ట్రంలో రాక్షస పాలన సాగిస్తున్నారని, రాక్షస పాలనకు సమాధి కట్టడానికి ప్రజలు సిద్ధంగా ఉన్నారని టీడీపీ రాష్ట్ర వాణిజ్య విభాగం ప్రధాన కార్యదర్శి వక్కలగడ్డ మల్లికార్జున హెచ్చరించారు. నేను సైతం బాబు కోసం అంటూ ఆంధ్రప్రదేశ్ మాజీ ముఖ్యమంత్రి, తెలుగుదేశం పార్టీ జాతీయ అధ్యక్షులు నారా చంద్రబాబునాయుడు అక్రమ అరెస్ట్ కు నిరసనగా మార్కాపురం పట్టణం లోని విద్యుత్ శాఖ కార్యాలయం ఎదుట మాజీ శాసనసభ్యులు కందుల నారాయణ రెడ్డి ఆదేశాల మేరకు గురువారం బిసి సోదరులు ఒకరోజు నిరాహారదీక్ష లో పాల్గొన్నారు. ఈ సందర్భంగా వక్కలగడ్డ మాట్లాడుతూ తప్పుడు కేసులు బనాయించి జగన్ రాక్షసానందం పొందుతున్నారని విమర్శించారు. ప్రజలు అంతా గమనిస్తున్నారు అని అన్నారు. వచ్చే ఎన్నికల్లో జగన్ కు ప్రజాగ్రహం తప్పదు అని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో నియోజకవర్గ పోల్ మేనేజ్మెంట్ క్లస్టర్ ఇంచార్జ్ కందుల రామిరెడ్డి , మౌలాలి, కొప్పుల శ్రీనివాస్,గఫార్,బిసి సోదరులు, తెలుగుదేశం నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.

## నాగంపల్లి లో గడప గడపకు



అగ్ని న్యూస్,కొనకనమిట్ల: మండలంలోని నాగంపల్లి గ్రామ (సచివాలయం) పంచాయతీ లో గడప గడపకు మన ప్రభుత్వం కార్యక్రమం గురువారం నిర్వహించారు. గడప గడపకు కార్యక్రమం లో పర్యటించిన ఎమ్మెల్యే కె.పి నాగార్జున రెడ్డి కి ప్రజలు ఘన స్వాగతం పలికారు. 2లో

## 14 మంది పేకాట రాయుళ్లు అరెస్టు

### - భారీగా నగదు స్వాధీనం



అగ్ని న్యూస్,కంభం:అర్ధరాత్రి పేకాట శిబిరంపై బేస్తవారపేట పోలీసులు ఆకస్మిక దాడి చేసి భారీ మొత్తంలో నగదు,సెల్ఫోన్లు, ద్విచక్ర వాహనాలు స్వాధీనం చేసుకున్నారు.బెస్తవారిపేట మండలం పూసలపాడు గ్రామ సమీపంలో పేకాట నిర్వహిస్తున్న 14 మంది వ్యక్తులు అదుపులోకి తీసుకుని వారి వద్ద నుండి 18 మొబైల్ ఫోన్లు,పది ద్విచక్ర వాహనాలు, 1.23.700 రూపాయలు నగదు స్వాధీనం చేసుకున్నట్లు కంభం సిఐ రాజేష్ తెలిపారు.అదుపులోకి తీసుకున్న వ్యక్తులను, ప్రాపర్టీని కోర్టులో హాజరు పరచనునట్లు బేస్తవారిపేట ఎస్సై నరసింహారావు తెలిపారు.

## త్రిపురాంతకేశ్వరుని సేవలో మంత్రి మేరుగ


అగ్ని న్యూస్,త్రిపురాంతకం: మండలంలోని ప్రముఖ పుణ్యక్షేత్రమైన శ్రీ త్రిపురాంతకేశ్వర స్వామి, శ్రీమద్ బాల త్రిపుర సుందరి దేవి అమ్మవారి ఆలయాలను రాష్ట్ర సాంఘిక సంక్షేమ శాఖ మంత్రి ,ప్రకాశం జిల్లా ఇన్చార్జి మంత్రి మేరుగ నాగార్జున గురువారం సందర్శించారు. ఆయనకు ఆలయ సాంప్రదాయం ప్రకారము ఈవో ఈదుల చెన్నకేశవరెడ్డి పూర్ణకుంభం,మంగళ వాయిద్యాలతో స్వాగతం పలికారు.అనంతరం అమ్మవారి దేవాలయంలో కుంకుమ పూజలు నిర్వహించారు.వారికి దేవాలయ కార్యనిర్వాహణాధికారి తీర్థ ప్రసాదములు అందజేసినారు. జిల్లా ప్రాదేశిక సభ్యులు జాన్ పాల్, వెంకట పిచ్చయ్య, మల్లికార్జున రావు, ఎల్లారెడ్డి, ప్రధాన అర్చకులు విశ్వం,ప్రసాద శర్మలు, ఆలయ సిబ్బంది పాల్గొన్నారు.

## నాగంపల్లి లో గడప గడపకు

ఎమ్మెల్యే ప్రతి గడపకు వెళ్లి లబ్ది దారులకు జగనన్న ప్రభుత్వం అందిస్తున్న సంక్షేమ పథకాల గురించి వివరించి, వారికి సంక్షేమ పథకాల కరపత్రాలు అందజేశారు. ఈ కార్యక్రమంలో ఎమ్మెల్యే తో పాటు మాజీ ఎమ్మెల్యే ఉడుముల శ్రీనివాసరెడ్డి,ఎంపీపీ , వైస్ ఎంపీపీలు, సర్పంచి,ఎంపీటీసి,జెసిఎస్ కన్వీనర్, సచివాలయ కన్వీనర్లు,గ్రామ ముఖ్య నాయకులు,మండల ముఖ్య నాయకులు,మండల అధికారులు, సచివాలయ సిబ్బంది, వాలంటీర్లు గృహ సారథులు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.








## ప్రభుత్వ జూనియర్ కళాశాల లో స్వచ్ఛతాహి




అగ్ని న్యూస్, కొమరోలు:స్థానిక ప్రభుత్వ జూనియర్ కళాశాల నందు ఎన్ఎస్ఎస్ యూనిట్ వాలంటీర్లతో కళాశాల స్వచ్ఛతాహి సేవ కార్యక్రమం గురువారం నిర్వహించడం జరిగింది. ఎన్ఎస్ఎస్ ప్రోగ్రాం ఆఫీసర్ అబ్బూరి అల్లూరయ్య, ఎన్ఎస్ఎస్ వాలంటీర్లు పాల్గొని కళాశాల ప్రాంగణంలోని పిచ్చి మొక్కలను, గడ్డిని తొలగించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ విద్యార్థులందరూ దేశభక్తి సేవాభావం ప్రతి ఒక్కరూ స్వచ్ఛతలో భాగంగా పరిసరాలను పరిశుభ్రంగా ఉంచుకునేందుకు స్వచ్ఛతాహి సేవా కార్యక్రమంలో భాగస్వాములు కావాలని తెలియజేశారు. ఈ కార్యక్రమంలో కళాశాల ప్రిన్సిపల్. శ్రీనివాసులు,ఎన్ఎస్ఎస్ వాలంటీర్లు పాల్గొన్నారు.

## రైల్వే ప్రయాణికుల భద్రతపై అవగాహన సదస్సు



అగ్ని న్యూస్, గిద్దలూరు: గిద్దలూరు రైల్వే స్టేషన్‌లో రైల్వే రక్షకదళ సిబ్బంది ఆధ్వర్యంలో యాంటీ హ్యూమన్ ట్రాఫికింగ్, ప్రయాణికుల, మహిళల భద్రతపై అవగాహన కార్యక్రమాన్ని నిర్వహించారు.ఎవరైనా అపరిచితులు రైళ్లలో చిన్నారులకు తినుబండారాలు ఇస్తే వాటిని తీసుకోరాదని, రైల్వేలో ప్రయాణం చేసేటప్పుడు మహిళలు విలువైన ఆభరణాలు ధరించి కిటికీల వద్ద ఉండరాదని , మహిళా ప్రయాణీకుల భద్రత, రైలు ప్రయాణంలో తీసుకోవలసిన చర్యలను అరికట్టడం గురించి డ్రగ్స్ విధానం గురించి అవగాహన కల్పించారు. ముఖ్యంగా పిల్లల అక్రమ రవాణాకు సంబంధించి ప్రయాణీకులకు అవగాహన కల్పించారు. రైల్వేలో ప్రయాణం చేసేటప్పుడు ప్రయాణికులకు అత్యవసర సమయంలో టోల్ ఫ్రీ హెల్ప్‌లైన్ నెం.139 లేదా 1098 నెంబర్ కి ఫోన్ చేయాలని తెలియజేశారు.ఈ కార్యక్రమంలో ఆర్.పి.యఫ్ హెడ్ కానిస్టేబుల్ అల్తాఫ్ హుస్సేన్, కానిస్టేబుల్ శేషయ్య, స్టేషన్ మాస్టర్ దానమయ్య, బుకింగ్ సూపర్వైజర్ లక్ష్మీనారాయణ స్టేషన్ సిబ్బంది పాల్గొన్నారు.

## జగనన్న సురక్ష సద్వినియోగం చేసుకోవాలి



అగ్ని న్యూస్,పెద్దారవీడు: ప్రభుత్వం అమలు చేస్తున్న జగనన్న సురక్ష కార్యక్రమాన్ని ప్రజలు సద్వినియోగం చేసుకోవాలని వైద్యాధికారి డా. సునీల్ నాయక్ కోరారు. గురువారం పెద్దరవీడు మండలంలోని మద్దలకట్ట గ్రామంలో నిర్వహిస్తున్న జగనన్న ఆరోగ్య సురక్ష వైద్య శిబిరానికి ముఖ్య అతిథిగా డ్వామా పీడీ శీనారెడ్డి పాల్గొని, కార్యక్రమాన్ని ప్రారంభించారు. వైఎస్ఆర్ కంటి వెలుగు పథకం కింద పలువురికి అద్దాలు పంపిణీ చేసి, ఆయుష్మాన్ కార్డులు అందజేశారు. వచ్చిన రోగులకు వైద్యపరీక్షలు నిర్వహించి మందులు పంపిణీ చేశారు 2650 మందికి టోకెన్లు ఇవ్వగా 650 మందికి వైద్య పరీక్షలు నిర్వహించి, మిగిలిన వారిని వివిధ వైద్యశాలలకు రిఫర్ చేశారు. కార్యక్రమంలో వైసిపి నాయకులు మూల సత్యనారాయణరెడ్డి, ఒద్దుల లక్ష్మిరెడ్డి ,వరుణ్ ప్రకాష్, రవి, సుక్కుర్, రవిపాల్, వైద్య సిబ్బంది, ఆశా వర్కర్స్ పాల్గొన్నారు.

## శనగ విత్తనాలు పంపిణీ ప్రారంభం



అగ్ని న్యూస్, గిద్దలూరు:మండలంలోని అన్ని రైతు భరోసా కేంద్రాల్లో గురువారం నుంచి రైతులకు శనగ విత్తనాలు పంపిణీ ప్రారంభం చేశామని మండల వ్యవసాయ అధికారి విజయభాస్కర్ రెడ్డి తెలిపారు. ఆసక్తి కలిగిన రైతులు తమ పొలాల పాస్ బుక్, ఫోన్ నెంబర్, ఆధార్ కార్డు తీసుకుని రైతు భరోసా కేంద్రాలకు వెళ్లిపేరు నమోదు చేసుకోవాలని సూచించారు. రాష్ట్ర ప్రభుత్వం సబ్సిడీ పై శనిగ విత్తనాలు పంపిణీ చేయనున్నట్లు పేర్కొన్నారు.



## జగనన్న సురక్ష పేదల పాలిట ఆరోగ్య రక్ష

- డాక్టర్ చప్పల్లి కనకదుర్గ

అగ్ని న్యూస్,మార్కాపురం: ముఖ్యమంత్రి జగన్ మోహన్ రెడ్డి ప్రతిష్టాత్మకంగా చేపట్టిన జగనన్న సురక్ష కార్యక్రమం పేదలకు ఆరోగ్య రక్ష అని కౌన్సిలర్, శ్రీశైల దేవస్థానం ధర్మకర్త డాక్టర్ కనకదుర్గ అన్నారు. మండలంలోని వేములకోట గ్రామంలో తిప్పాయపాలెం పిహెచ్సి మెడికల్ ఆఫీసర్ హిమబిందు పర్యవేక్షణలో జగనన్న సురక్ష కార్యక్రమాన్ని గురువారం నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా వైయస్సార్ వైద్య విభాగం రాష్ట్ర ప్రధాన కార్యదర్శి డాక్టర్ చెప్పల్లి కనకదుర్గ, ఎంపీడీవో తోట చందన, గ్రామ సర్పంచ్ గుంజే రాజేశ్వరి హాజరై ప్రారంభించారు. ప్రాంగణంలో ఏర్పాటు చేసిన వివిధ రకాల స్టాల్స్ ను ముఖ్య అతిథులు పరీక్షించారు. ఈ సందర్భంగా డాక్టర్ చెప్పల్లి కనకదుర్గ మాట్లాడుతూ పేదల కోసం రాష్ట్ర ముఖ్యమంత్రి వైయస్ జగన్మోహన్ రెడ్డి అనేక పథకాలు ప్రవేశపెట్టారని, రాష్ట్రవ్యాప్తంగా పేదల కోసం జగనన్న సురక్ష కార్యక్రమాన్ని ఏర్పాటు చేయడం ఎంతో ఆనందదాయకమని అన్నారు. కార్పొరేట్ వైద్యం అందుకోలేని పేద ప్రజల కోసం జగనన్న సురక్ష అండగా ఉంటుందని, ప్రతి ఒక్కరూ జగనన్న సురక్షలో పరీక్షలు నిర్వహించుకొని మందులను అందుకోవాలని కోరారు. 172 రకాల మందులను ప్రజలకు అందిస్తున్నట్లు ఆమె తెలిపారు. ప్రజలకు వైద్య సేవలు అందించుటకు ఆర్థో స్పెషలిస్ట్ విజయ్ కుమార్, ఎస్ స్ఫూర్తి తదితర వైద్యులు వైద్య పరీక్షలు నిర్వహించారు. అనంతరం కొంతమంది కి కళ్ళజోళ్లను అందించారు. ఈ కార్యక్రమంలో వీఆర్వో సుబ్బరామిరెడ్డి, కార్యదర్శి ఎన్వి నారాయణరెడ్డి, రేవతి, తిప్పాయపాలెం పిహెచ్సి ఏఎన్ఎంలు రమాదేవి, స్వర్ణలత, సచివాలయసిబ్బంది, అంగన్వాడి కార్యకర్తలు, తదితరులు పాల్గొన్నారు.

## సృజనాత్మక ఆలోచనలు అవసరం






అగ్ని న్యూస్, మార్కాపురం: కిట్స్ ఇంజనీరింగ్ కాలేజీలో ఎన్ఎస్ఎస్ యూనిట్ ఆధ్వర్యంలో క్రియేటివ్ థింకింగ్, డెవలప్మెంట్ అండ్ ఎంప్లాయిమెంట్ పై గురువారం అవగాహన కార్యక్రమం నిర్వహించారు. ఈ అవగాహన కార్యక్రమానికి రిసోర్స్ పర్సన్స్ గా ప్రముఖనిపుణులు డాక్టర్ కే శ్రీ లక్ష్మీ , డాక్టర్ సుబ్బారావు లు పాల్గొని విద్యార్థిని విద్యార్థులకు డిప్రెషన్ లోకి వెళ్లడానికి ముఖ్య కారణాలు,వెళ్లకుండా ఉండాలంటే ఏం చేయాలి, జాబ్స్ కి ప్రిపేర్ అవ్వాలంటే ఎలా థింగ్ చేయాలి,అనేక విషయాలపై విద్యార్థి విద్యార్థులకు అవగాహన కల్పించారు.ఈ కార్యక్రమంలో కళాశాల ప్రిన్సిపాల్ డాక్టర్ విక్ర్షస్థారెడ్డి , కళాశాల వైస్ ప్రిన్సిపాల్ డాక్టర్ ఏ.రంగనాయకులు, కళాశాల ఏవో బి ప్రభాకర్,ఎన్ఎస్ఎస్ ప్రోగ్రామ్ ఆఫీసర్ పివి అనిల్ కుమార్ వివిధ విభాగపు అధిపతులు పి రామ్మోహన్,డాక్టర్ జెవి అనిల్ కుమార్,కే రాముడు,కే కిషోర్ బాబు, ప్రసన్న మురళి ఎన్ రంగస్వామి,ఉపాధ్యాయ ఉపాధ్యాయేతర సిబ్బంది పాల్గొన్నారు.

ప్రపంచం ఇప్పుడు మీ చేతిలో :
అగ్ని దిన పత్రికలో మీ ఇష్టమైన వారికి జన్మదిన శుభాకాంక్షలు తెలపండి
కేవలం 499/- మాత్రమే only soft copy

# కరపత్రాలు ఆవిష్కరణ



అగ్ని న్యూస్, గిద్దలూరు:గిద్దలూరు ఎల్ఐ సి ఆఫీసు వద్ద ఎల్ఐసి ఏజెంట్ ఆర్గ నైజేషన్ ఆఫ్ ఇండియా ఆధ్వర్యంలో గురువారం కరప త్రాలను ఆవిష్కరణ చేశారు. ఈనెల 9వ తేదీన హైదరాబాదులో జో నల్ కార్యాలయం వద్ద జరిగే ధర్నాను జయప్రదం చేయాలని కరప త్రాలను ,గోడ పత్రికలను ఎల్ఐసి నాయకులు ఆవిష్కరించారు. ఈ కార్యక్రమంలో నెల్లూరు డివిజన్ అధ్యక్షుడు బెజవాడ శివయ్య, డివిజన్ వర్కింగ్ ప్రెసిడెంట్ బి వెంకట్రావు ,రాష్ట్ర కమిటీ సభ్యులు, ప్రకాశం జిల్లా అధ్యక్షుడు ఆర్ రామకోటిరెడ్డిగిద్దలూరు సిఐటియు , ఐ సి ఇయు నాయకులు, ఏజెంట్లు పాల్గొన్నారు.

# బోరు ప్రారంభించిన టీడీపీ నాయకులు



అగ్ని న్యూస్, పొదిలి: పొదిలి నగర పంచాయతీలోని నేతపాలేం నందు నీటి కష్టాలు ఉన్నందున స్థానిక తెలుగుదేశం పార్టీ 1వార్డు బూత్ కన్వీనర్ అరిక రాము, వారి తమ్ముడు అరిక రాజు సొంత నిధులు 30 వేల రూపాయలతో మోటర్ ఏర్పాటు చేశారు. గురువారం మాజీ జెడ్పిటిసి సభ్యులు కాటూరి వెంకట నారాయణ బాబు చేతుల మీదుగా మోటారు ఆన్ చేయించి ప్రారంభించినారు. ఈ కార్యక్రమంలో నేతపాలేం ఇన్చార్జి సామంతపూడి నాగేశ్వరరావు, జిల్లా కార్యదర్శి యర్రంరెడ్డి వెంకటేశ్వర రెడ్డి, జిల్లా ముస్లిం మైనారిటీ సెల్ అధ్యక్షులు షేక్ రసూల్, అధికార ప్రతినిధి షేక్.యాసిన్,జిల్లా రైతు నాయకులు కల్లూరి చిన్న సోమయ్య, ఇల్లులు, హజరత్తయ ,నాగేశ్వరరావు, బండి శ్యామ్, సాదు లక్ష్మీనారాయణ ,బండి రమణయ్య తదితరులు పాల్గొన్నారు.



# పచ్చి రొట్ట తో పలు ప్రయోజనాలు

అగ్ని న్యూస్, గిద్దలూరు:మండలంలోని ముండ్లపాడు రైతుభరోసా కేంద్రం లో గ్రామ స్థాయి వ్యవసాయ సలహా మండలి సమావేశం గురువారం నిర్వహించారు. మండల వ్యవసాయాధికారి విజయ భాస్కర్ రెడ్డి పాల్గొని రైతులకు సలహాలు, సూచనలు తెలియజేసారు. ప్రస్తుతం వ్యవసాయశాఖ లో పచ్చిరొట్టె విత్తనాలు జనుములు, పిల్లి పెసరలు,జీలుగలు 50 శాతం రాయితీ పై అందజేస్తున్నామని తెలియజేసారు.పచ్చి రొట్ట వేయడం వల్ల పంటకు చాలా ప్రయోజనాలు ఉన్నాయని అన్నారు.పచ్చి రొట్ట వల్ల నేల గుల్లగా మారి నీరు ఇంకే గుణం పెరుగుతుందని,నేలలో సూక్ష్మ జీవులు పెరిగి జీవ రసాయనిక చర్యలు కూడా జరుగుతాయి అని తెలిపారు. దీనివల్ల నేల సారం పెరుగుతుందన్నారు. ఉత్పాదకత సామర్థ్యం కూడా పెరుగుతుందని,నేలలో అందుబాటులోని చాలా రకాల పోషకాలు అందుబాటులోకి వస్తాయని తెలిపారు.ఎరువులు వేసినప్పుడు వాటి లభ్యతను నేలలోని సూక్ష్మ జీవులు పెంచుతాయని ఆయన అన్నారు.పప్పు జాతిపంటల వల్ల రైజోబియం బ్యాక్టీరియా పెరగడం వల్ల ఎకరానికి 20 నుంచి 50 కేజీల నత్రజని అందుతుందిఈ మేరకు ఎరువులు తగ్గించుకోవచ్చు అన్నారు.కలుపు మొక్కలు పెరగకుండా ఇవి కాపాడతాయని,భూమి లోతుల్లో ఉన్న పోషకాలను కూడా ఉపరితలానికి తీసుకొచ్చి పంట మొక్కలు వాటిని వినియోగించుకునేలా మారుస్తాయని వివరించారు. పశువుల మేతగా కూడా ఇది ఉపయోగపడతాయన్నారు.వీటిలో జీలుగ పంటను చౌడు భూముల్లో వేస్తారని ,ఎకరానికి 10 నుంచి పన్నెండు కిలోల విత్తనాన్ని ఇసుకతో కలిపి పొలం అంతా చల్లుకోవాలి. పూత దశకు వచ్చాక కలియ దున్నితే ఎకరానికి 9 నుంచి 10 టన్నుల పచ్చి రొట్ట లభిస్తుంది. జనుమును అన్ని నేలల్లో పెంచవచ్చు. దీన్ని పశువులకు మేతగా కూడా వాడవచ్చు. పిల్లి పెసరను చౌడు భూములు తప్ప వేరే నేలల్లో పండించవచ్చు. వీటన్నింటినీ పది కేజీల విత్తనాలు వేస్తే ఐదు నుంచి ఆరు టన్నుల పచ్చి రొట్ట లభిస్తుంది. పెసర, మినుము పంటలను వేయడం వల్ల పశు గ్రాసంతో పాటు భారీగా పచ్చి రొట్ట కూడా లభిస్తుంది. పచ్చి రొట్టె విత్తనాలు కావలసిన రైతులు మీ గ్రామం లోని రైతు భరోసా కేంద్రం కి ఆధార్ కార్డు,పట్టాదారు పాసుబుక్ మరియు మొబైల్ నెంబర్ తీసుకొని మీకు కావాల్సిన విత్తనాలు పొందవచ్చును.ఈ కార్యక్రమంలో గ్రామ వ్యవసాయ సహాయకులు రవిచంద్రుడు, రైతులు పాల్గొన్నారు.



# అక్రమ నిర్మాణాలపై చర్యలు తీసుకోవాలి - బీజేపీ

అగ్ని న్యూస్, గిద్దలూరు:గిద్దలూరు పట్టణం లో అక్రమ నిర్మాణాలు వివిధ ప్రాంతాలలో జరుగుతున్నాయని, వాటిని నిరోధించాలని బీజేపీ నాయకులు డిమాండ్ చేశారు. ప్లాన్ అప్రూవల్ అన్ని కూడా కరెక్ట్ గా ఉన్న స్థలాలకు మాత్రమే పెర్మిషన్ ఇవ్వాలని, అలాగే పంట కాలువలు మీద నీటి కుంట ల మీద అక్రమ నిర్మాణాలను ఆపాలని పార్టీ నాయకులు పేర్కొన్నారు.వీటిని ఆపక పోతే రాబోయే రోజులలో ప్రజల అవసరాలకు ఇబ్బంది గా మారే అవకాశం ఉందని అన్నారు. ప్రభుత్వ స్థలాలను కాపాడాలని మునిసిపల్ కమిషనర్ రామ కృష్ణయ్య ని స్థానిక మున్సిపల్ కార్యాలయం లో గురువారం కలసి వినతి పత్రం అందజేశారు. వీటి మీద తక్షణమే చర్యలు తీసుకొని ప్రభుత్వ రంగ ఆస్తులని కాపాడాలని కోరారు. ఈ కార్యక్రమంలో గిద్దలూరు పట్టణ బీజేపీ అధ్యక్షుడు బివి రామాంజనేయులు,జనరల్ సెక్రెటరీ ముప్పూరి శ్రీనివాసులు పాల్గొన్నారు.

## చెన్నకేశవుని దర్శించుకున్న స్వామీజీ



అగ్ని న్యూస్, మార్కాపురం: శ్రీ లక్ష్మీ చెన్నకేశవ స్వామి దేవస్థానానికి అష్టాక్షరి త్రిదండి సంపత్ కుమార్ జీయర్ స్వామి వారు గురువారం విచ్చేశారు. వీరికి ఆలయ కమిటీ చైర్మన్ పెనుగొండ కేశవరావు దంపతులు, ఆలయ ప్రధాన అర్చకులు శ్రీపతి అప్పనాచార్యులు, వికాస తరంగిణి మహిళా భక్తులు స్వాగతం పలికారు.కృష్ణాజిల్లా ఉల్లిపాలెం దగ్గర వైష్ణవ పీఠం ద్వారా హిందూ ప్రచారంలో భాగంగా 106 దివ్య దేశాలలో లక్ష్మీనారాయణ యజ్ఞ కార్యక్రమాన్ని నిర్వహించారు. అదేవిధంగా ఈ మధ్యకాలంలో 107 లక్ష్మీనారాయణ హెూమాన్ని, పూరి జగన్నాథ ఆలయంలో నిర్వహించారు. రేపు రాబోయే ఫిబ్రవరిలో 108 వ లక్ష్మీనారాయణ హెూమాన్ని బృందావనంలో నిర్వహిస్తామని స్వామి వారు తెలిపారు.

సుధాకర్ & నిరంజన్ ఆధ్వర్యంలో
9705508500,9966297266
MICE కోచింగ్ సెంటర్
TET+DSC క్లాసులు ప్రారంభమైనవి
స్టేట్ ఫేమ్ ఫ్యాకల్టీచే బోధించబడుతున్న ఏకైక సంస్థ
TET-I 2022 అద్భుత ఫలితాలు
ఉదయశాట్ విజన్ దగ్గర, నెహ్రూబజార్, మార్కాపురం 9705508500,9966297266

పంతులు మెస్
యస్.యస్.నగర్, మార్కాపురం
టి.శివకేశవ
9885934854, 6281798511

## కళాజాత లతో ఖాతాదారులకు అవగాహన





అగ్ని న్యూస్, మార్కాపురం: ఆంధ్ర ప్రగతి గ్రామీణ బ్యాంక్ మార్కాపురం శాఖ ఆధ్వర్యంలో జాతీయ వ్యవసాయ, గ్రామీణ అభివృద్ధి బ్యాంక్ నాబార్డ్ ఆర్థిక, సాంకేతిక అక్షరాస్యత సదస్సు కార్యక్రమాన్ని గురువారం దోర్నాల మండలంలోని రామచంద్ర కోట, కటకానపల్లి, గ్రామాలలో నిర్వహించడం జరిగింది. ఈ సందర్భంగా ఏపీజీపి మేనేజర్ టి.ప్రసాదు మాట్లాడుతూ బ్యాంకు సేవలను ప్రతి ఒక్కరు సద్వినియోగం చేసుకోవాలని కోరారు. ఈ కార్యక్రమం ఫీల్డ్ ఆఫీసర్ దిలీప్ అధ్యక్షతన నిర్వహించడం జరిగింది. ఈ కార్యక్రమాన్ని కళాకారుల ద్వారా గ్రామ ప్రజలకు బ్యాంకు సేవలు గురించి వివరించడం జరిగింది. బ్యాంకు అందించే రుణవులు పొదుపు చేయడం వలన కలిగే ఖాతాదారులకు పాటలు ద్వారా వివరించారు. ఈ కార్యక్రమంలో బ్యాంకు సిబ్బంది ప్రసన్న తదితరులు పాల్గొన్నారు. సైబర్ క్రైమ్ వలన జరిగే నష్టాలు తెలుసుకోవాలని డిజిటల్ ఖాతా వలన కలిగే లాభాలు ఫిక్స్ డిపాజిట్ వలన ప్రజలు నగదును భద్రపరుచుకునే విధానంపై ప్రతి ఒక్కరు అప్రమత్తంగా ఉండాలని కోరారు.

## విధులను బహిష్కరించిన న్యాయవాదులు



అగ్ని న్యూస్, గిద్దలూరు :గిద్దలూరు ప్రిన్సిపల్ జూనియర్ సివిల్ జడ్జి కోర్టు ,అడిషనల్ ఫస్ట్ క్లాస్ మేజిస్ట్రేట్ కోర్టు నందు గురువారం న్యాయవాదులు తమ విధులను బహిష్కరించారు. ఈ సందర్భంగా బార్ అసోసియేషన్ అధ్యక్షులు షేక్ యాసిన్ బాషా మాట్లాడుతూ కోర్టులలో దాఖలు చేసే పిటిషన్ లకు ఇప్పటి వరకు వేస్తున్న రూ. 1 స్టాంప్ స్థానంలో రూ. 20 న్యాయవాదుల వెల్ఫేర్ స్టాంప్ వేయాలని బార్ కౌన్సిల్ ఆఫ్ ఏపీ జారీ చేసిన ఉత్తర్వులను వెనక్కి తీసుకోవాలని, ఈ ఉత్తర్వుల వల్ల న్యాయవాదులు ఇబ్బందులకు గురవుతారని, ఈ స్టాంపుల వినియోగానికి వ్యతిరేకంగా విధులను బహిష్కరించామని తెలిపారు. బార్ అసోసియేషన్ జనరల్ సెక్రటరీ ఏ. తిరుమల ప్రసాద్ మాట్లాడుతూ శుక్రవారం కూడా విధులను బహిష్కరించేందుకు న్యాయవాదులు తీర్మానించారని చెప్పారు. ఈ కార్యక్రమంలో పలువురు న్యాయవాదులు పాల్గొన్నారు.

ప్రపంచం ఇప్పుడు మీ చేతిలో : అగ్ని దిన పత్రికలో మీ ఇష్టమైన వారికి జన్మదిన శుభాకాంక్షలు తెలపండి
కేవలం 499/- మాత్రమే only soft copy